క్లుప్తంగా

వైభవంగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ: మండల పరిధిలోని మొద్దులమల్లేపల్లి గ్రామంలో కొనసాగుతున్న సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ హాజరై రథోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవేందర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంపీపీ జాన్‌యాదవ్, శిరందాసు కృష్ణయ్య, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, సర్పంచ్ ప్రేమలత, గన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉజ్జిని నరేందర్‌రావు, మాస భాస్కర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్‌కు ఎంపిక



మిథిల్‌ను అభినందిస్తున్న ప్రజ్ఞ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ తదితరులు

దేవరకొండ: పట్టణంలోని ప్రజ్ఞ కోచింగ్ సెంటర్‌కు చెందిన విద్యార్థి సూరేపల్లి మిథిల్ ఆలిండియా సైనిక్ స్కూల్‌కి ఎంపికైనట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ కుకుడాల కవితాశ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వెలువడిన రెండో విడత ఈ-కౌన్సెలింగ్ ఫలితాల్లో మిథిల్ ఆలిండియా సైనిక్ స్కూల్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కోచింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వాహకురాలు కుకుడాల కవితాశ్రీనివాస్‌తో పాటు కోచింగ్ సెంటర్ బోధనా సిబ్బంది మిథిల్‌ను అభినందించారు. కార్యక్రమంలో పేర్ల శేఖర్, జంపాల వరుణ్, గీత, సూరేపల్లి చంద్రమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.

జానారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు



జానారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

హాలియా: మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ఇటీవల అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సోమవారం నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలు జానారెడ్డిని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. జానారెడ్డిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ హాలియా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పట్టణ ఓబీసీ అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు, అనుముల శివాలయం కమిటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, పెద్దిరెడ్డి ఉపేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

'సర్వేపల్లి'కి ఘన నివాళి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని సాగర్ రోడ్డులో గల నీరజ విద్యానికేతన్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో సోమవారం భారతదేశ మొట్టమొదటి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సైదయ్య, డైరెక్టర్ రమేష్, మట్టయ్య, నాగు, వంశీ, కౌసల్య, శృతి, భాను, షహీన్, సంతోషి, వాణి తదితరులున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ బాడ్మింటన్ అసోషియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం పట్టణంలోని మినీ స్టేడియంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పారశ్వం నవీన్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా అంజయ్య, ఉపాధ్యక్షులుగా సాయిబాబ, సికిందర్, మధు, కార్యదర్శులుగా శ్రీధర్‌రెడ్డి, అజీముద్దీన్, నాగేందర్‌రెడ్డి, కోశాధికారిగా లక్ష్మీనారాయణతో పాటు 8మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఉచితంగా కార్డులు ఇవ్వాలి

మాడుగులపల్లి: భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా లేబర్ కార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని ఆగామోత్కూర్‌లో సోమవారం జరిగిన ఆగామోత్కూర్, చిరుమర్తి, పోరెడ్డిగూడెం గ్రామాల భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్డులు లేకపోవడంతో కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలకు కార్మికులు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నేరుగా లేబర్ అధికారితోనే కార్డులు జారీ చేయించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పరశురాములు, పిల్లల మధు, నక్క సైదులు, లతీఫ్, బాబా, రవి, సైదులు, నాగయ్య, రాజు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

హాలియా: వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హాలియా ఫైర్ స్టేషన్ అధికారి యుగంధర్ ప్రసాద్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం హాలియా పట్టణంలోని బీవీ నగర్ ప్రాంతానికి చెందిన గృహిణులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా అవకాశం ఉంటుందని అన్నారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే 101 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది శ్రీరాములు, శంకర్, ఎస్‌కే నాగుల్‌మీరా, జలంధర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండలో..

దేవరకొండ: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం దేవరకొండ పట్టణంలోని తాటికోల్ రోడ్డులో అగ్ని ప్రమాదాల నివారణపై మహిళలకు దేవరకొండ ఫైర్ స్టేషన్ అధికారి రాజునాయక్, సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజునాయక్ మాట్లాడుతూ.. గ్యాస్ లీకేజీ ద్వారా ఇళ్లల్లో, పని ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు గోనె సంచులు, బ్లాంకెట్లను నీటిలో తడిపి గ్యాస్ సిలిండర్లకు చుట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఫయాజ్ ఖాన్, మధు, భాస్కర్‌రెడ్డి, నవీన్, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.



హాలియా: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది



దేవరకొండ: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● నాగార్జునసాగర్ ఎమ్మెల్యే భగత్

పెద్దవూర: రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండలంలోని నాయినివానికుంట గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో, పులిచర్ల గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాల్‌కు ఏ గ్రేడ్ రూ.2060, బీ గ్రేడ్ రూ.2040కు కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ధాన్యంలో తేమ, తాలు, చెత్త లేకుండా తీసుకురావాలని సూచించారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా తేమశాతాన్ని బట్టి కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వరుస క్రమంలో కాంటాలు వేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గజ్జెల లింగారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆడెపు రామలింగయ్య, మాజీ ఎంపీపీ అంతయ్య, సర్పంచ్‌లు కూన్‌రెడ్డి మల్లారెడ్డి, సైదమ్మనాగయ్య, ఎంపీటీసీ దేవసాని లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర: నాయినివానికుంటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భగత్

బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు

అడవిదేవులపల్లి: మండలంలోని మొల్కచర్ల, బంగారికుంటతండాలో సోమవారం ఐసీడీఎస్, ఐసీపీఎస్‌ల ఆధ్వర్యంలో సర్పంచులు పెరుమళ్ల శ్రీను, సుజాత సహకారంతో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత బాలల పరిరక్షణ కమిటీలపై ఉందన్నారు. అదేవిధంగా గ్రామాల్లో భ్రూణ హత్యలు, ఆడపిల్లల అమ్మకాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దైద వెంకులు, మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను, ఐసీడీఎస్, ఐసీపీఎస్ సిబ్బంది విద్య, రమణి, నాగమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాంనాయక్, వార్డు సభ్యురాలు భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు రాణి, శ్రీదేవి, పద్మ, సుజాత, ఆశ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులున్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

● దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ: విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషిచేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్‌ను సోమవారం స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌వీటీతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఉచిత కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాళ్ల శ్రీధర్‌గౌడ్, కృష్ణకిషోర్, ముత్యాల సర్వయ్య, ఉమామహేశ్వర్, రాజ్‌కుమార్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తాళ్ల సురేష్, ఉజ్జిని విద్యాసాగర్ రావు, సతీష్‌గౌడ్, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులున్నారు.

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి..

పెద్దఅడిశర్లపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు జరిగిన పలువురు ప్రజాప్రతినిధులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా, అధికారులు తమ తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంఈఓ తరి రాము, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథతో సురక్షిత తాగునీరు

కొండమల్లేపల్లి: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సురక్షితమైన తాగునీరు అందిస్తుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో రూ.25 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, కేసాని లింగారెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రమావత్ దస్రూనాయక్, మేకల శ్రీనివాస్‌యాదవ్, ముత్యాల సర్వయ్య, సర్పంచ్ శ్రీరాములు, రావుల సత్యనారాయణ, డీఈ నగేశ్, శంకర్‌నాయక్, బొడ్డుపల్లి కృష్ణ, రావుల వెంకటయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

హాలియా: మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని 6వ వార్డు కౌన్సిలర్ గౌనీ సుధారాణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజారమేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆరో వార్డులో వీధిలైట్లు, ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకును శుభ్రం చేయకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరో వార్డులోని ఓవర్‌హెడ్ ట్యాంకు మెట్లు విరిగి శిథిలావస్థకు చేరుకుందని, కనీసం వాటర్ ట్యాంకును శుభ్రం చేయక మూడేళ్లవుతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వార్డులోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలుగక అంధకారంలో మగ్గుతున్నాయన్నారు. ఇదే విషయమై చైర్‌పర్సన్‌కి పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కర్రెడ్ల నరసింహ, సురభి హరిబాబు, కురాకుల శ్రీను, బొమ్మపాల కొండలు, గౌతమ్, రామునాయక్, ప్రకాష్‌రెడ్డి, నవీన్ తదితరులు ఉన్నారు.



మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కౌన్సిలర్ సుధారాణి తదితరులు

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

హాలియా: గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా సర్పంచ్‌లు ముందస్తు చర్యలు చేపట్టాలని అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతీపురుషోత్తం అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన అనుముల మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొంతమంది సర్పంచులు, అధికారులు గైర్హాజరయ్యారు. సమావేశంలో పాల్గొన్న పలువురు సర్పంచులు మాట్లాడుతూ.. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక ఇబ్బందిపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలన్నారు. అనంతరం హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లును ప్రజాప్రతినిధులు, అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి, సూపరింటెండెంట్ సమ్మద్, ఎంపీఓ బత్తుల వెంకటేశ్వర్లు, ఎంఈఓ బాలునాయక్, విద్యుత్ ఏఈ బాలు, ఏఓ సంతోషి, సీడీపీఓ పద్మావతి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

మిర్యాలగూడ: ఉపాధి హామీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ముడావత్ రవినాయక్, పిల్లుట్ల సైదులు, బావండ్ల పాండు, చౌగాని వెంకన్న, శ్రీనివాస్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

వేములపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది కానీ కొనుగోళ్లను మరిచిందని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో హమాలీలతో కలిసి ఆయన ధాన్యం బస్తాలను మోసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏడాది కాలానుగుణంగా ఏ పంట వేయాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రైతులు కరుణాకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



హమాలీలతో కలిసి ధాన్యం బస్తాలు మోస్తున్న మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్

వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

త్రిపురారం: ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలను ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి, దైద శ్రీను డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శ్రీనిధి భవనం ఎదురుగా వీఓఏలు చేస్తున్న సమ్మెకు సోమవారం వారు మద్దతు ప్రకటించి మాట్లాడారు.. వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, రూ.10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతి నెలా వీఓఏల బ్యాంక్ అకౌంట్‌లో జీతాలు జమచేయాలన్నారు. నిబంధనల ప్రకారం అర్హులైన వీఓఏలను సీసీలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షులు పడిశల సైదులు, పుష్పలత, పద్మ, సరిత, కుమారి తధితరులు పాల్గోన్నారు.

కనీస వేతనం అమలు చేయాలి

పెద్దవూర: ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని తెలంగాణ ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు చిలుముల దుర్గయ్య అన్నారు. సమస్యలను పరిష్కరించాలని ఐకేపీ వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. వీఓఏలకు సెర్ప్ నుంచి ఐడీ కార్డులు ఇవ్వాలని, ప్రతి నెల వేతనాలను వ్యక్తిగత ఖాతాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమల్ల వెంకటేష్ వీఓఏల సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పాతనబోయిన పద్మ, పాల్తీ శంకర్, వీరబోయిన పద్మ, తరి భిక్షం, చెన్ను రజిత, మేడారం సత్యనారాయణ, రమేష్‌రాథోడ్, రాజేందర్, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

డిండి మండలంలో..

డిండి: ఐకేపీ ఆధ్వర్యంలో పని చేస్తున్న వీఓఏల సమస్యలు పరిష్కరించాలని వీఓఏల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతావత్ శరత్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఐకేపీ భవనం ఎదుట వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మెలో సోమవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ పేరుతో వీఓఏలచే అధికంగా పని చేయిస్తూ వారికి ప్రభుత్వం తగిన జీతం ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భయ్యా వెంకటయ్య, నారాయణసింగ్, మల్లేష్, శ్రీను, పుల్లమ్మ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూరలో సమ్మె చేస్తున్న వీఓఏలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



అడవిదేవులపల్లి: కొత్తనందికొండలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు



త్రిపురారం: రాగడపలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ తదితరులు

అడవిదేవులపల్లి: మండల పరిధిలోని కొత్తనందికొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ కుర్ర సేవ్యానాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాలునాయక్, ఉప సర్పంచ్ స్వామి, కాటం రామయ్య తదితరులున్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండలంలోని రాగడపలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పీఏసీఎస్ చైర్మన్ ధనావత్ జయరాంనాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ నర్సయ్య, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు మాధ ధనలక్ష్మివెంకటేశ్వర్లు, పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

నిడమనూరులో..

నిడమనూరు: మండల కేంద్రంలోని వేంపాడ్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం నుంచి ధాన్యం కొనుగోళ్లు మొదలైనట్లు నిడమనూరు పీఏసీఎస్ సీఈఓ జానయ్య తెలిపారు. వారం క్రితమే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినా సాంకేతిక కారణాల వల్ల ఇన్ని రోజులు కొనుగోళ్లు జరపలేదన్నారు. అదేవిధంగా మండలంలోని రాజన్నగూడెంలో వెనిగండ్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కూడా ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు.

పోస్టాఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలి

కొండమల్లేపల్లి: ఉపాధి కూలీలకు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ అనుసంధానం రద్దు చేసి పోస్టాఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చిన్నఅడిశర్లపల్లిలో ఉపాధి కూలీలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకాలంలో వేతనాలు రాకపోవడంతో ఉపాధి కూలీల సంఖ్య తగ్గుతుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆయన వెంట సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జ్యోతి, అండాలు, పుల్లమ్మ, కాశమ్మ, వెంకటయ్య తదితరులున్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ: రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని మిర్యాలగూ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలోని షాబునగర్ ఏఆర్‌సీ గార్డెన్‌లో ముస్లింలకు ప్రభుత్వం అందజేస్తున్న రంజాన్ తోఫాను రాష్ట్ర ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 51మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.33,47,500 విలువ గల చెక్కులను రాష్ట్ర ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ఎమ్మెల్యే భాస్కర్‌రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూకల సరళాహన్మంతరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు సమితి సభ్యుడు కుందూరు వీరకోటిరెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, హాతిరాంనాయక్, రవితేజ, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

మత సామరస్యానికి ఇఫ్తార్ విందు ప్రతీకగా నిలుస్తుందని ఎమ్మెల్యే భాస్కర్‌రావు అన్నారు. పట్టణంలోని షాబునగర్ ఏఆర్‌సీ గార్డెన్స్‌లో ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ భార్గవ్‌తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ మండల పరిధిలోని ఆలగడప గ్రామాన్ని ప్రభుత్వం ఇండస్ట్రీయల్ జోన్ నుంచి తొలగించడంతో ఆలగడప, రాయినిపాలెం, జాలుబాయితండా, అవంతీపురం గ్రామాల రైతులు సోమవారం ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ డెవలప్‌మెంట్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, ఎంపీపీ సరళ, నాయకులు మిట్టపల్లి సైదులుయాదవ్, వెలిశెట్టి రామకృష్ణ, పూసపాటి రాజయ్య, చతుర్ల శ్రీనివాస్, సుబ్బారావు, లింగమయ్య, రాజు, కృష్ణయ్య తదితరులున్నారు.



మిర్యాలగూడ: ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

సంక్షిప్త సమాచారం

కరపత్రం ఆవిష్కరణ

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న లంబాడీ సింహ గర్జన-చలో మిర్యాలగూడ కరపత్రాలను సోమవారం సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ పట్టణంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనావతదునాయక్, రవితేజనాయక్, బాలునాయక్, మంగ్తానాయక్, పవన్‌నాయక్, కిషన్‌నాయక్ తదితరులున్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

హాలియా: బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీడీపీఓ పద్మావతి అన్నారు. అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని కేజీబీవీలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పదో తరగతి పరీక్షలు రాసిన బాలికలు కంప్యూటర్ శిక్షణ, టైలరింగ్, బ్యూటీషన్ కోర్సులకు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098, 100, 181 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, పాఠశాల ఎస్‌ఓ హైమావతి, సూపర్‌వైజర్ రమాదేవి, మేరీ తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆసరా

గుర్రంపోడు: మండలంలోని తేనపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కోరె రాములు కుటుంబాన్ని సోమవారం ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన అనిల్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా పేద కుటుంబం కావడంతో రాములు పెద్దకర్మ నిర్వహించేందుకు గాను కుటుంబ సభ్యులకు రెండు బస్తాల బియ్యం అందించారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుడు సత్యం, మండల ఫౌండేషన్ చైర్మన్ కట్టబోయిన లక్ష్మయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

దేవరకొండ(చందంపేట): ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని పౌరసరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. సోమవారం చందంపేట మండల పరిధిలోని పోలేపల్లి వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతుల వివరాలను ఎప్పటికప్పుడు పొందుపర్చాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని తరలించాలని పేర్కొన్నారు. మిల్లర్ల మాట విని ఇష్టానుసారంగా ధాన్యం తరలించడం నిబంధనలకు విరుద్ధమన్నారు.

ఆర్థికసాయం అందజేత

త్రిపురారం: మండల కేంద్రానికి చెందిన రెమడాల వెంకన్న సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి రూ.10వేలు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి రూ.5వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి వెంకన్న మృతదేహానికి నివాళులర్పించారు. వారి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ చిలుముల బుచ్చమ్మ, యూత్ అధ్యక్షుడు చిలుముల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ త్రిపురారం పట్టణ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

నిడమనూరు: మండలంలోని మారుపాక గ్రామానికి చెందిన ఈగల శివ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శివ కుటుంబ సభ్యులను సోమవారం లిఖిత్ ఫౌండేషన్ చైర్మన్ స్వామిగౌడ్ పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన వెంట పోలెబోయిన రవి, సతీష్, దుర్గ, కోటేష్, లింగస్వామి తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

పెద్దఅడిశర్లపల్లి: ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి ఆనంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మోహన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో భాగంగా 200 రోజులు పని కల్పించి, కూలి రూ.600 చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు చందూనాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులున్నారు.

మురుగు కాల్వ పనులకు శంకుస్థాపన

పెద్దఅడిశర్లపల్లి: మండల కేంద్రంలో ఎంపీటీసీ నిధులతో చేపట్టిన మురుగు కాల్వ నిర్మాణ పనులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ జెడ్పీ ఫ్లోర్ లీడర్, పెద్దఅడిశర్లపల్లి జెడ్పీటీసీ అలుగుబెల్లి శోభారాణి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఏవీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య, ఎంపీటీసీలు పిల్లి సత్యశ్రీ, మధుసూదన్‌రెడ్డి, మాద సునీత, నారాయణ, నాయకులు పల్లె సత్యనారాయణ, వెంకటయ్య, ఆంజనేయులు, సహదేవుడు, ఆమటి శివ తదితరులు పాల్గొన్నారు.